ఎన్నికల సమరానికి సిద్ధమవ్వండి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్

అల్లవరం: రాబోయే సార్వత్రిక ఎన్నికల సమరానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు. కోడూరుపాడు గుడ్డివానిచింత సత్యకస్తూరి ఫంక్షన్ హాల్‌లో మంత్రి విశ్వరూప్ అధ్యక్షతన సిద్ధం కార్యక్రమంపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఏలూరులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించనున్న సిద్ధం కార్యక్రమానికి కార్యకర్తలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వేలాదిగా తరలిరావాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి యుద్ధం జరగనున్నదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక వైపు, పచ్చపార్టీలు మరో వైపు ఉన్నాయని చెప్పారు. మనమందరం ధర్మం వైపున నిలబడి వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ని గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమైనా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరికల శ్రీను, ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, వైఎస్ ఎంపీపీ వడ్డి గంగ, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోసు, పరమట శ్రీను, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు సాధనాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


గొల్లవిల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

మళ్లీ జగనే ముఖ్యమంత్రి

ఉప్పలగుప్తం: ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని గొల్లవిల్లి ఆడిటోరియంలో సిద్ధం కార్యక్రమంపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి త్వరలో ఏలూరులో సీఎం జగన్ భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తలతో నేరుగా మాట్లాడతారన్నారు. ప్రతి కార్యకర్త, వలంటీర్, గృహసారథులు గ్రామాల్లో సీఎం జగన్ ప్రభుత్వం చేసిన మంచిని ఇంటింటికీ వివరించాలన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత జగనన్నదేనన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, కుంచే బుల్లియ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, ఏఎంసీ వైస్ చైర్‌పర్సన్ బడుగు మేరీకుమారి, డైరెక్టర్‌లు చప్పిడి దుర్గారావు, నిమ్మకాయల కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెట్టా అప్పారావు, కొంకి ఏడుకొండలు, వంగా గిరిజాకుమారి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


సిద్ధం అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

మున్సిపల్ స్టాండింగ్ కమిటీలు నియమించాలి

- ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై చర్చ


కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి


మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

అమలాపురం టౌన్: అమలాపురం మున్సిపాలిటీలో పలు విభాగాలకు స్టాండింగ్ కమిటీలు నియమించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు మాట్లాడారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్‌లో స్టాండింగ్ కమిటీలు వేయాలన్న విషయాన్ని మంత్రి పినిపే విశ్వరూప్ దృష్టిలో పెట్టామని చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి అన్నారు. మున్సిపల్ పాలక పక్ష కౌన్సిలర్లు మట్టపర్తి నాగేంద్ర, సంసాని బులినాని, గొవ్వాల రాజేష్, దొమ్మేటి రాము, చిట్టూరి పెదబాబు తదితరులు అజెండాలోని పలు అంశాలపై చర్చించారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు కూడా పట్టణ అభివృద్ధికి సంబంధించిన చర్చలో భాగస్వామ్యం అయ్యారు. పదో వార్డు గాంధీనగర్‌లో ఓ లేవుట్‌కు ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మించే అంశంపై పాలక, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఆ అంశాన్ని తీర్మానించాలని ప్రతిపక్ష కౌన్సిలర్లు పట్టుబడితే సమగ్ర సమాచారం కోసం వాయిదా వేయాలని పాలక పక్షం పట్టుపట్టింది. చివరకు అంజెండాలోని 31వ అంశమైన సీసీ రోడ్డుకు సంబంధించిన పూర్తి సమాచారంతో వచ్చే కౌన్సిల్‌కు తీసుకురావాలని పాలక పక్షం సూచించి ఆమోద ముద్ర వేయలేదు. ఈ అంశంపై పాలక పక్ష కౌన్సిలర్లు సంసాని బులినాని, చిత్రపు రామకృష్ణ, కొల్లాటి దుర్గాబాయి చర్చించారు. ప్రతీ నెలా జరిగే సాధారణ సమావేశంలో 19 అంశాల అజెండాను ఆమోదిస్తే అత్యవసర సమావేశంగా మరో 35 అంశాలతో కూడిన అంజెండాపై కూడా పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు వాడివేడిగా చర్చించారు. మున్సిపల్ డీఈఈ నాగ సతీష్ కౌన్సిలర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు యేడిద శ్రీను, అబ్బిరెడ్డి చంటి, పిండి అమరావతి, గండి హారిక, తిక్కా సత్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్‌ఓగా మహిళా పోలీస్


డీఎస్పీ అంబికా ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సుధామాధురి

అల్లవరం: ఎంట్రుకోన సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వాసంశెట్టి సుధామాధురి ఉత్తమ బీఎల్‌ఓగా ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో జేసీ నపూర్ అజయ్, ఆర్‌డీఓ కేశవవర్ధన్‌రెడ్డి, డీఎస్పీ అంబికాప్రసాద్ చేతుల మీదుగా అవార్డుని అందుకున్నారు. ఉత్తమ బీఎల్‌ఓ అవార్డు గ్రహీతను ఎంపీడీఓ కృష్ణమోహన్, సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల అందజేత

తాళ్లరేవు: ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా నూతనంగా మంజూరైన గ్యాస్ కనెక్షన్‌లను స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి, స్థానిక నాయకులు కలిసి 58 మంది లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మల్లాడి భైరవమూర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నున్న శంకర్‌నారాయణ, సచివాలయ కార్యదర్శి టేకుమూడి వేణుగోపాల్, ఎంపీటీసీ సభ్యులు నందికోళ్ల శ్రీదేవి, రత్స ముత్యాలు, ఉపసర్పంచ్ విత్తనాల రామకృష్ణ, గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లు, మండల సేవాదళ్ అధ్యక్షుడు భూసారపు పద్మారావు తదితరులు పాల్గొన్నారు.


తాళ్లరేవులో లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తున్న నాయకులు

ఫిబ్రవరి 15 నాటికి ఈ-పంట నమోదు పూర్తి చేయాలి

అల్లవరం: వచ్చే నెల 15వ తేదీ నాటికి ఈ-పంట నమోదు 100 శాతం పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు అన్నారు. అల్లవరం మండలం బెండమూర్లంకలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో 1,600 ఎకరాల్లో వరి నాట్లు పూర్తవ్వగా, ఇప్పటివరకూ 1,300 ఎకరాల్లో ఈ-పంట నమోదు పూర్తి చేశామన్నారు. ఈ-పంట నమోదులో రైతుల పేర్లు, విస్తీర్ణం, సర్వే నెంబర్, పంట పేరు, పంట రకం, వరి నాట్లు వేసిన తేదీ తదితర వివరాలను తనిఖీలు చేస్తున్నామన్నారు. దాళ్వా సీజన్ ఇప్పటికే చాలా ఆలస్యమైందని, రైతులు ఆలస్యం చేయకుండా వరినాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం కోడూరుపాడులో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట వైఎస్ ఎంపీపీ ముత్యాల వెంకట రామకృష్ణ, సర్పంచ్ బర్రే సీతారత్నం, ఏఓ ఎస్‌వీవీ సత్యనారాయణ, వీపీఏ విజయలక్ష్మి, రైతులు గుర్రం నాగభూషణం, ఈలి స్వామి, రోళ్ల వెంకటరత్నం పాల్గొన్నారు.


బెండమూర్లంకలో ఈ-పంట నమోదుని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు

హ్యాండ్ వాష్ స్టేషన్ ప్రారంభం

అమలాపురం టౌన్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) అమలాపురం పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉచితంగా ఏర్పాటైన హ్యాండ్ వాష్ స్టేషన్‌ను కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు శనివారం ప్రారంభించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ఇటీవల కాలంలో విస్తృత ప్రచారం చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హ్యాండ్ వాస్ స్టేషన్‌ను ఏర్పాటుచేసిన మెప్మాను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి.రామలక్ష్మి, మెప్మా డీపీఎం శ్రీనివాస్, పట్టణ సమాఖ్య రిసోర్స్ పర్సన్ పాము శ్యామల, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.


హ్యాండ్ వాస్ స్టేషన్‌లో చేతులు పరిశుభ్రం చేసుకుంటున్న చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి

విశ్రాంత ఉపాధ్యాయుడు జానకిరాముడు మృతి

తాళ్లరేవు: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పూర్వపు అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కాశి జానకిరాముడు(85) శనివారం మృతి చెందారు. ఆయన పది రోజుల క్రితం జారిపడిపోవడంతో తలకు గాయమై ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి ఎంతో మందిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దారని, ఆయన మృతి తీరని లోటని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి.ఈశ్వరరావు, బీఎస్‌ఐ నాయకులు గుత్తాల శ్రీరాములు, యడ్ల కుటుంబరావు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు, ఎండీ యూడబ్ల్యూ అధ్యక్ష, కార్యదర్శులు పెయ్యల రమేష్, తాడి షణ్ముఖరాజు, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకుడు అత్తిలి బాబూరావు అన్నారు.


జానకిరాముడు(ఫైల్)

ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు


కలెక్టర్ హిమాన్షుశుక్లా, జేసీ నుపూర్ అజయ్‌ల చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న రాయుడు



మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకుంటున్న వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, జనకళ్యాణ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వరరావు

అమలాపురం రూరల్: విధుల్లో ఉత్తమ సేవలందించినందుకు ఆర్డీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎంఎన్‌జీఎస్‌ఎస్‌పీ రాయుడు, ఈదరపల్లి వెల్ఫేర్ అసిస్టెంట్ చిక్కం మహేష్, జన కళ్యాణ్ సంస్థ ప్రాజెక్ డైరెక్టర్ బి.నాగేశ్వరరావులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్‌ల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. అవార్డులు అందుకున్న ఉద్యోగులను ఆర్డీవో కేశవ వర్ధనరెడ్డి, ఏఓ మురళీకృష్ణ, భాస్కర్, సీసీ బండి వెంకట్, వెంకటలక్ష్మి, పద్మనాభరావులు అభినందించారు.

సన్నవిల్లిలో పీఎంపీల సమావేశం

ఉప్పలగుప్తం: మండలంలోని సన్నవిల్లి గ్రామంలో గనిశెట్టి లక్ష్మణరావు స్వగృహంలో పీఎంపీ, ఆర్‌ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నిర్ణయాలకు లోబడి ఉండాలని ప్రజలకు సక్రమమైన వైద్యం అందించాలని తీర్మానించుకున్నారు. తమ అసోసియేషన్ కుటుంబంలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన సంఘ సభ్యుల పిల్లలను, వృత్తి రీత్యా సీనియర్ వైద్యులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కుండెం భాస్కరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు గనిశెట్టి లక్ష్మణరావు, కార్యదర్శి వజ్రపు రాంబాబు, కె.బాబురావు, ఎండీ రఫీ, దొమ్మేటి వెంకటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సన్నవిల్లిలో వైద్యులను సత్కరిస్తున్న సంఘ సభ్యులు

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

అమలాపురం రూరల్: సువర్ణ ఇండియా కంపెనీలో డిపాజిట్లు చేసి నష్టపోయిన తమను ప్రభుత్వం డబ్బులు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరారు. సువర్ణ ఇండియా పోరాట సమితి కన్వీనర్ కాశీ వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. 2011లో అధిక వడ్డీలు ఆశ చూపించి రూ.14 కోట్లు వసూలు చేసి మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్లు పరారయ్యారన్నారు. వారిపై 2014లో అమలాపురంలో పట్టణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా 2015లో జిల్లా కలెక్టర్ డైరెక్టర్ల ఆస్తులను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేశారన్నారు. బెయిల్‌పై వచ్చిన నిందితులు సీజ్ చేసిన ఆస్తులను తిరిగి పొంది అమ్మేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సీహెచ్ రత్నంరాజు, డి.రాంబాబు, కె.విజయకుమార్, జె.ప్రసన్నవేణి, బీవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీని పునరుద్ధరించాలంటూ వినతి

తాళ్లరేవు: మండల పరిధిలోని సుంకరపాలెం పంచాయతీ చెక్‌పోస్టు వద్ద నుంచి యానాం బైపాస్ రహదారి వరకూ గల డ్రైనేజీని పునురుద్ధరించాలని కోరుతూ ఆ ప్రాంతవాసులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని దక్షిణం వైపున గతంలో పంటబోదె ఉండేది. అయితే ఆ ప్రాంతంలో వ్యవసాయ భూమి అంతా నివాస, వ్యాపార స్థలాలుగా మారిపోవడంతో పంట బోదెను గత ఏడేళ్లుగా డ్రైనేజీగా ఉపయోగిస్తున్నారు. అయితే గత రెండేళ్లుగా ఆక్రమణలు పెరిగిపోయి డ్రైనేజీ మూసుకుపోవడంతో మురుగునీరు, వర్షం నీరు నిలిచిపోయి దోమలు, పురుగులు పెరిగిపోయి స్థానికులు జ్వరాలు, డయేరియాతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీని పునరుద్ధరించాలంటూ స్థానికులు జేఎస్‌వీ లక్ష్మి, జి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, ఎ.రాము, పి.వినోద్, డి.సతీష్‌బాబు, పి.శ్రీనివాస్ తదితరులు కలెక్టర్‌కు విన్నవించారు.

యోగాశ్రమ సభ్యుల రక్తదానం

రావులపాలెం: స్థానిక స్వామి వివేకానంద యోగా ఆశ్రమం సభ్యులు శనివారం రక్తదానం చేసినట్టు యోగా గురువు శ్రీనివాస్ తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నిత్యం రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. ఇందులో భాగంగా అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికోసం, రక్తహీనతతో బాధపడుతున్న వారికోసం, గర్భిణులకు సర్జరీ నిమిత్తం ఏరియా ఆస్పత్రి బ్లడ్‌బ్యాంక్‌లో 12 మంది తమ యోగా ఆశ్రమం సభ్యులు రక్తదానం చేశారన్నారు.

క్లుప్తంగా

క్రీడాకారులకు మంత్రి అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: స్థానిక బాలయోగి స్టేడియంలో శనివారం జరిగిన ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల్లో బాలికల విభాగంలో విన్నర్‌గా నిలిచిన ఎంట్రుకోన ఖోఖో జట్టు క్రీడాకారులను రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో విన్నర్‌గా నిలిచిన ఖోఖో జట్టుకి ఈ నెల 29న రూ.35 వేలు నగదు ప్రోత్సాహకం అందించనున్నారని ఎంపీడీఓ కృష్ణమోహన్ శనివారం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాసరావు, వాసర్ల శ్రీమన్నారాయణ, నార్గన శ్రీను, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

జేవీఎల్‌కు ఉత్తమ పురస్కారం


జేవీఎల్ నరసింహరావు

ముమ్మిడివరం: ఎల్బా ఇంటర్నేషనల్ కన్వీనర్ జేవీఎల్ నరసింహరావుకు హర్యానాకు చెందిన ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ విద్యా సేవారంగంలో చేసిన సేవలకు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు ఇచ్చి సత్కరించింది. జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న జేవీఎల్‌ను పెద్దిరెడ్డి శ్రీరామ, సీసీ హుస్సేన్, ఎల్బా సభ్యులు అభినందించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

అల్లవరం: రెండు మోకాళ్లకు శస్త్ర చికిత్స చేయించుకుని విశాంత్రి తీసుకుంటున్న అల్లవరం పంచాయతీ కోతులగుంట చెరువు ప్రాంతానికి చెందిన మట్టా నాగమణికి రూ.1.20 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని మంత్రి విశ్వరూప్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, బాపూజీ, బొక్కా శ్రీను, నామన సిద్ధాంతి, బోసు, వాసంశెట్టి నరసింహరావు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌కు నివాళి


చంద్రశేఖర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

యానాం: రీజెన్సీ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహానికి రీజెన్సీ ఉద్యోగులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రీజెన్సీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెక్కల వీరభద్రరావు, స్కూల్ హెచ్‌ఎం ప్రసాదరావు, బాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సునీత

అమలాపురం రూరల్: మండలంలోని బండారులంకలో హిందూ శ్మశానం ఆనుకుని ఉన్న అప్పర్ కౌశిక్ వద్ద రూ.10 లక్షలతో పాంచాలి, రూ.6 లక్షలతో గ్రావెల్ రోడ్డు, రూ.2 లక్షలతో వాటర్ పైప్ లైన్ నిర్మాణాలకు సర్పంచ్ పెనుమాల సునీత శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కామిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు అంకం హిమభారతి, గుత్తుల జానకిలక్ష్మి, వార్డ్ మెంబర్లు జాన గణేష్, కూర్మ క్రీస్తు బాబు, దంగేటి మురళీ, అంకం పెదరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై కుప్పకూలిన వృక్షం

అమలాపురం టౌన్: కొంకాపల్లి ఎత్తు రోడ్డులో ప్రధాన రోడ్డుపై ఓ వృక్షం శనివారం రాత్రి కుప్పకూలి విద్యుత్ తీగలపై పడింది. దీంతో తీగలు తెగి రోడ్డు మీద పడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి అక్కడ అంధకారం అలముకుని అటుగా వెళ్లే వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు. ప్రమాదం కారణంగా కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

సెర్ప్ ఉద్యోగుల మానవహారం

అమలాపురం టౌన్: సెర్ప్ జిల్లా జేఏసీ అధ్యక్షుడు డి.వరాలబాబు, కార్యదర్శి ముత్తాబత్తుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ సెర్ప్ ఉద్యోగులు స్థానిక గడియారం స్తంభం సెంటరులో శనివారం మానవహారం చేపట్టారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. హెచ్‌ఆర్‌లు అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండు చేశారు.

మన్విత మధుమయికి కలెక్టర్ సత్కారం


మన్విత మధుమయిను సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం రూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈదరపల్లి కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మాన్విత మధుమయి తన వేణు గానంతో అలరించారు. వేణు గానంలో అత్యుత్తమ ప్రతిభను మెచ్చి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆమెను మెమోంటో, శాలువతో సత్కరించారు.

డీఎస్పీ అంబికా ప్రసాద్‌కు అభినందనలు


డీఎస్పీ అంబికా ప్రసాద్‌ను అభినందిస్తున్న అశోక్

అమలాపురం టౌన్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీజీపీ కమెండేషన్ డిస్క్ అవార్డుతో పాటు సేవా పతకాన్ని అందుకున్న అమలాపురం డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్‌ను పలువురు అభినందించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుడుపూడి అశోక్ శనివారం సాయంత్రం డీఎస్పీ అంబికాప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల కుండీ అందించి అభినందించారు. డీఎస్పీని అభినందించిన వారిలో పట్టణ సీఐ క్రిస్టోఫర్, రూరల్ సీఐ పి.వీరబాబు, పలువురి ఎస్ఐలు ఉన్నారు.

కార్టూనిస్ట్ రాముకు ప్రత్యేక జ్యూరీ అవార్డు


కార్టూనిస్ట్ రాముకు ప్రత్యేక జ్యూరీ అవార్డు అందిస్తున్న వ్యంగ్య చిత్రకారులు దాస్, బాచి తదితరులు


అమలాపురం రూరల్: గుళ్లపల్లి అరుణ కుమారి స్మారక కార్టూన్ పోటీల్లో అమలాపురం మండలం బండారులంక గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ మాడా రాముకి ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించింది. విజయవాడ బాలోత్సవ భవన్‌లో బహుమతి ప్రదాన సభలో పోటీ నిర్వాహకులు, వ్యంగ్య చిత్రకారులు దాస్, బాచి, హాస్యానందం మాసపత్రిక ఎడిటర్ పి.రాము, సాహితీవేత్తలు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, జి.ఎలీషా, పాపర్తి శ్రీకాంత్ శర్మల చేతుల మీదుగా రాముకి ప్రత్యేక జ్యూరీ అవార్డు అందించారు.

భట్లపాలెంలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు


పరీక్షకు హాజరైన విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధ్యాపకులు

అమలాపురం రూరల్: భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో జేఈఈ మెయిన్స్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. రోజుకి రెండు విడతలుగా జరుగుతున్న ఈ పరీక్షలకు శనివారం ఉదయం 151 మందికి గాను 150 మంది హాజరవ్వగా, మధ్యాహ్నం 151 మందికి గాను 148 మంది హాజరయ్యారని కోఆర్డినేటర్ అడబాల కుమార్ తెలిపారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ దినోత్సవం


కాట్రేనికోనలో ఎలక్ట్రీషియన్ దినోత్సవంలో పాల్గొన్న ఎలక్ట్రీషియన్లు

కాట్రేనికోన: థామస్ అల్వా ఎడిషన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నవచైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ రివైండింగ్ వర్క్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఎలక్ట్రీషియన్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీఈపీడీసీఎల్ ఏఈ బి.నాగేశ్వరరావు, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్‌లు మాట్లాడుతూ చీకటిని పారదోలి విద్యుత్ వెలుగులు ప్రపంచానికి అందించిన థామస్ అల్వా సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్షుడు సంసాని కోటేశ్వరరావు, సంసాని నాగేశ్వరరావు, ఎలక్ట్రీషియన్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి శ్రీనివాసవర్మ, సభ్యులు కాగిత సత్తిబాబు, దొమ్మేటి నాగేశ్వరరావు, వనచర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.